లోలెవల్ వంతెనలతో ఇక్కట్లు

- చిన్నపాటి వర్షానికే వంతెనల పైనుంచి ప్రవహిస్తున్న వరద
- పలు గ్రామాలకు నిలిచిపోతున్న రాకపోకలు
- హైలెవల్ వంతెనలు నిర్మించాలని ప్రజల వేడుకోలు


అనంతారం-పొట్లపహాడ్ గ్రామాల మధ్య లోలెవల్ వంతెనపై పారుతున్న వరద (ఫైల్)

పెన్‌పహాడ్ : మండలంలోని పలు గ్రామాల మధ్య ఉన్న లోలెవల్ వంతెనలతో ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు. భారీ వర్షాలు కురిసినప్పుడు వంతెనలు మునిగిపోయి రాకపోకలు నిలిచిపోతున్నాయి. వరదలు వచ్చినప్పుడు రాకపోకలకు ఆటంకం లేకుండా హైలెవల్ వంతెన నిర్మించాల్సిన అధికారులు గతంలో లోలెవల్ వంతెనలు నిర్మించి చేతులు దులుపుకున్నారు. దీంతో భారీ వర్షాలు కురిసినప్పుడు వరద నీరు వంతెనల పైనుంచి ప్రవహించి రోజు తరబడి రాకపోకలు నిలిచిపోతున్నాయి. మండలంలోని అనంతారం-పొట్లపహాడ్, అనంతారం-అనాజీపురం, నారాయణగూడెం-నాగులపహాడ్ గ్రామాల మధ్య రోడ్లపై లోలెవల్ వంతెనలు నిర్మించారు. కానీ రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఎత్తు పల్లాలను పట్టించుకోకుండా వంతెన నిర్మాణం చేపట్టడంతో చిన్నపాటి వర్షానికే వంతెనల పైనుంచి వరద నీరు ప్రవహిస్తుంది. దీంతో వరదలు వచ్చినప్పుడల్లా ఆయా గ్రామాల మధ్య రాకపోకలు పూర్తిగా స్తంభించిపోతున్నాయి. ఇదిలా ఉండగా రోడ్డు వెడల్పు చిన్నగా ఉండడంతో వాహనాలు తిరిగి వెళ్లడానికి వీలు కాకపోవడంతో వరద ఉధృతి తగ్గే వరకు ఎక్కడి వారు అక్కడే ఉండాల్సిన పరిస్థితి నెలకొంటుందని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వరద తగ్గే వరకు ఇంటికే పరిమితం..

అనంతారం-పొట్లపహాడ్, అనాజీపురం-అనంతారం గ్రామాల మధ్య లోలెవల్ వంతెనలు ఉండడంతో చిన్నపాటి వర్షానికే వరద నీరు వంతెనల పైనుంచి వెళ్తుంది. దీంతో ఆయా గ్రామాల వాహనదారులు, ప్రజలు పనుల నిమిత్తం ఇతర గ్రామాలకు వెళ్లకుండా వరద తగ్గే వరకు ఇంటికే పరిమితం కావాల్సివస్తుందని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఈ సారి వానాకాలం ప్రారంభం కాకముందే వర్షాలు కురుస్తుండడంతో ఆయా వాగులకు వరదలు వస్తే గతేడాది మాదిరిగానే నరకయాతన పడాల్సి వస్తుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి లోలెవల్, ఇరుకు వంతెనలను తొలగించి వాటి స్థానంలో ఎగువ వంతెన (హైలెవల్ వంతెన) నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

నిధులు మంజూరు చేయాలి

లోలెవల్ వంతెనలతో వరదలు వచ్చినప్పుడు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. ప్రస్తుత ఉన్న లోలెవల్ వంతెనల స్థానంలో హైలెవల్ వంతెనలు నిర్మించాలని పలుమార్లు విన్నవించినా అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రజాప్రతినిధులు స్పందించి నూతన వంతెనల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలి.

– వెంకన్న, పొట్లపహాడ్

వంతెనల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపిస్తాం



లోలెవల్ వంతెనలతో వర్షం వచ్చినప్పుడు ఆయా గ్రామాల ప్రజలు రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. హైలెవల్ వంతెనల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తాం. నిధులు మంజూరైన వెంటనే పనులు ప్రారంభించి మండల ప్రజల సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తాం.

– శ్రీకాంత్‌రెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ

తడి -పొడి చెత్తను వేరుచేసి ఇవ్వాలి


అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, సిబ్బంది

సూర్యాపేట అర్బన్ : మున్సిపాలిటీలోని ప్రజలు తడి - పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ అన్నారు. 100రోజుల ప్రణాళికలో భాగంగా శుక్రవారం 5వరోజు పట్టణంలోని దురాజ్‌పల్లిలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన తడి-పొడి చెత్తను వేరుచేయు విధానంపై వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు 100 రోజుల ప్రణాళికను అమలు చేస్తుందన్నారు. 5వ రోజు కార్యక్రమంలో భాగంగా వీధుల్లో సంచరించే కుక్కల పట్ల జాగ్రత్తగా ఉండాలని, చిన్న పిల్లలను కుక్కలకు దూరంగా ఉండేలా చూడాలన్నారు. వార్డులలో నీటి సరఫరాకు సంబంధించి క్లోరినేషన్ టెస్టులు చేశారు. వార్డులో నిరుపేద మహిళలను గుర్తించి స్వయం సహాయక సంఘం ఏర్పాటుకు, స్ట్రీట్ వెండర్ సంఘాల ఏర్పాటు చేసేందుకు సర్వే చేశామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ డీఈ సత్యారావు, సానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఏఈ తిరుమలయ్య, యేనేపల్లి యాదగిరి, టీఎంసీ శ్వేత, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ శివప్రసాద్, 5వ వార్డు అధికారి భూతం మహేష్, సీఓలు, ఆర్పీలు, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

కుట్టుమిషన్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి


శిక్షణను ప్రారంభిస్తున్న పంచాయతీ కార్యదర్శి

ఆత్మకూర్ (ఎస్) : మహిళల స్వయం ఉపాధి కోసం స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేస్తున్న ఉచిత కుట్టుమిషన్ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని పంచాయతీ కార్యదర్శి లింగయ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఏపూర్‌లో గ్రామ స్వరాజ్య సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. నెల రోజుల పాటు మహిళలకు ఉచిత కుట్టు శిక్షణతో పాటు సర్టిఫికెట్ అందజేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి పొందాలని అన్నారు. కార్యక్రమంలో గ్రామ స్వరాజ్య సంస్థ మండల కోఆర్డినేటర్ షేక్ నజీమా, మాజీ సర్పంచ్ రజిత, దామిడి మంజుల, బుడిగ లింగయ్య, మహిళలు తదితరులు ఉన్నారు.

పంటల సాగుపై రైతులకు అవగాహన


ఆత్మకూర్ (ఎస్) : పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు


పెన్‌పహాడ్ : అనాజీపురంలో మాట్లాడుతున్న శాస్త్రవేత్త బి.శ్రీదేవి

ఆత్మకూర్(ఎస్) : రైతులు తమ భూముల్లో భూసార పరీక్షలు చేయించి దానికి అనుగుణంగా పంటల సాగు చేసుకోవాలని భారత వరి పరిశోధన సంస్థ శాస్త్రవేత్త వి.మానస అన్నారు. వికసిత కృషి సంకల్ప అభియాన్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని తుమ్మల పెన్‌పహాడ్, ఏపూరు గ్రామాలలో రైతులకు పంటల సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. రానున్న వానాకాలం సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని పంటల సాగులో నూతన సాంకేతిక పరిజ్ఞానంతో సాగు చేయాలన్నారు. భూసార పరీక్షలకు అనుగుణంగా ఎరువుల వాడకం ఉండాలని, రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు దృష్టి సారించాలన్నారు. చెరువు మట్టి, పెంటమట్టితో పాటు పచ్చిరొట్టతో భూమిలో సారం పెరుగుతుందని, ఎరువుల వాడకం తగ్గుతుందన్నారు. కార్యక్రమంలో కేవీకే గడ్డిపల్లి శాస్త్రవేత్త, మండల వ్యవసాయ అధికారిని దివ్య, విస్తరణ అధికారులు బాలాజీ, శివమూర్తి, రైతులు వెంకటరామిరెడ్డి, క్రాంతి తదితరులు ఉన్నారు.

ముందస్తు సాగుతో అధిక దిగుబడులు

పెన్‌పహాడ్ : రైతులు ముందస్తు సాగు విధానాలు పాటించి అధిక దిగుబడులు పొందాలని ఐకార్ ప్రధాన శాస్త్రవేత్త బి.శ్రీదేవి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అనాజీపురం గ్రామంలో కేవీకే గడ్డిపల్లి, వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో వికసిత కృషి సంకల్ప అభియాన్ పేరుతో వానాకాలం సీజన్‌కు సంబంధించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. వానాకాలం సీజన్‌కు రైతులు సిద్ధంగా ఉండాలని సూచించారు. వివిధ పంటల వివరణ, కొత్త వంగడాలు, సహజ వ్యవసాయ పద్ధతులపై స్పష్టతనిచ్చారు. భూసార పరీక్షలు తప్పక చేయించుకోవాలని, దాని ఆవశ్యకతను రైతులకు వివరించారు. కార్యక్రమంలో కేవీకే గడ్డిపల్లి శాస్త్రవేత్తలు సీహెచ్ నరేష్, మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారులు మురళీ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారమే భూ భారతి లక్ష్యం

- సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవ్


తాళ్లగడ్డ (సూర్యాపేట) : రెవెన్యూ సదస్సులో మాట్లాడుతున్న ఆర్డీఓ వేణుమాధవ్

పెన్‌పహాడ్ : భూ సమస్యలను పరిష్కరించడమే భూ భారతి రెవెన్యూ సదస్సుల లక్ష్యమని ఆర్డీఓ వేణుమాధవ్‌రావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దోసపహాడ్ గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. సాదాబైనామాతో రైతుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ మంగయ్య తన భూ సమస్యపై దరఖాస్తు చేసుకోగా పరిశీలన చేసి మాట్లాడారు. అదే విధంగా ధర్మాపురంలో గ్రామంలో తహసీల్దార్ లాలు భూభారతి రెవెన్యూ సదస్సులో పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో ఆర్ఐలు రంజిత్‌రెడ్డి, అజీజా భేగం, సీనియర్ అసిస్టెంట్ రాధా తదితరులు పాల్గొన్నారు.

సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

తాళ్లగడ్డ (సూర్యాపేట) : రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవరావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని యండ్లపల్లి రైతు వేదికలో తహసీల్దార్ కృష్ణయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సదస్సులో 142 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

చివ్వెంల : రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గుంజలూరు గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రకాశ్‌రావు, ఆర్ఐలు శ్రావణి, శ్రీనివాస్, కార్యదర్శులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులు

తిరుమలగిరి : భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ హరిప్రసాద్ కోరారు. శుక్రవారం మండలంలోని తాటిపాముల, నందాపురం గ్రామాలలో భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. తాటిపాములలో 145, నందాపురంలో 67 దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో డీటీ జాన్‌మహ్మద్, ఆర్ఐలు జార్జిరెడ్డి, సుజిత్‌రెడ్డి, శ్రీశైలం, రవికాంత్, సిబ్బంది పాల్గొన్నారు.


భూభారతి చట్టంతో రైతులకు మేలు


అర్వపల్లి : భూభారతి చట్టంతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని తహసీల్దార్ బాషపాక శ్రీకాంత్ అన్నారు. మండలంలోని అడివెంల, కాసర్లపహాడ్ గ్రామాల్లో శుక్రవారం భూభారతి రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో 158 దరఖాస్తులను రైతుల నుంచి స్వీకరించారు. కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ చిప్పలపల్లి యాదగిరి, సీనియర్ అసిస్టెంట్ పెరుమాళ్ల ప్రసన్న, గిర్దావర్‌లు జలేందర్‌రావు, వెంకట్‌రెడ్డి, కార్యదర్శి మహాలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

తుంగతుర్తి : భూభారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ దయానందం అన్నారు. శుక్రవారం మండలంలోని బండరామారం, వెలుగుపల్లి గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ గ్రామసభల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. బండరామారం-52, వెలుగుపల్లి-90 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐలు రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ జోహార్, శ్రవణ్, మహేశ్, రాము పాల్గొన్నారు.

నాగారం : భూ భారతితో రైతుల సమస్యలు పరిష్కారం అవుతాయని తహసీల్దార్ హరికిశోర్ శర్మ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఫణిగిరి ఆవాసం చెన్నాపురంలో నిర్వహించిన రెవెన్యూ గ్రామసభలో పాల్గొని మాట్లాడారు. సదస్సులో రైతుల నుంచి 12 దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ షాహిన్‌భేగం, ఆర్ఐ అల్లావుద్దీన్, ఎంపీఎస్ఓ రమేష్, సీనియర్ అసిస్టెంట్ షఫీ, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

మద్దిరాల : భూ భారతి రెవెన్యూ సదస్సును మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఇన్‌చార్జ్ తహసీల్దార్ బి.కంఠమయ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ముకుందాపురం, పోలుమల్ల గ్రామంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.


తిరుమలగిరి : తాటిపాములలో రెవెన్యూ సదస్సులో పాల్గొన్న తహసీల్దార్ హరిప్రసాద్


పెన్‌పహాడ్ : దోసపహాడ్‌లో రైతుతో మాట్లాడుతున్న ఆర్డీఓ వేణుమాధవ్

బడిఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి


చివ్వెంల : వట్టిఖమ్మంపహాడ్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు


తుంగతుర్తి : వెంపటిలో..

చివ్వెంల : బడిఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం క్రిష్ణయ్య అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని వట్టిఖమ్మంపహాడ్‌లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని, ప్రైవేట్ పాఠశాలలో ఫీజుల అధికంగా ఉంటాయని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, పద్మ, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

తిమ్మాపురంలో బడిబాట కార్యక్రమం

మండలంలోని తిమ్మాపురం జెడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు శుక్రవారం గ్రామంలో బడిబాట ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం రేణుక, పీఎస్ హెచ్ఎం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు గిరిప్రసాద్, రుబీనా, జానీషరీఫ్, నాగస్వామి, ఏడుకొండలు, కావ్య, ప్రసన్నకుమార్, శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి సైదులు, తదితరులు పాల్గొన్నారు.

బడిబాట ప్రచారం ప్రారంభం

అర్వపల్లి : మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం బడిబాట కార్యక్రమం ప్రారంభమైంది. మండలంలోని కాసర్లపహాడ్ జెడ్పీహెచ్ఎస్, పీఎస్‌ల ఆధ్వర్యంలో గ్రామసభను నిర్వహించి ప్రతిజ్ఞ చేసి ప్రచారం జరిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో హెచ్ఎంలు పి.నర్సింహాచారి, ఇ.వెంకటేశ్వర్లు, చైర్‌పర్సన్ నూర్జహాన్, కార్యదర్శి నెహ్రూనాయక్, ఉపాధ్యాయులు దండుగుల యల్లయ్య, చల్లా వెంకటేశ్వర్లు, సీమా, వైవీ.రావు, నిర్మల, ఎం.యాదగిరి, దబ్బేటి యాదగిరి, భూపతి శ్రీనివాస్‌గౌడ్, పుష్పలత, అంగన్‌వాడీ టీచర్ రేణుక, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎస్) : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని మండల విద్యాధికారి ధారాసింగ్ అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని ఏపూరు గ్రామంలో శుక్రవారం వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్ఎం వీరారెడ్డి, ఉపాధ్యాయులు భరత్‌కుమార్, రూసీ, వెంకన్న, కార్యదర్శి, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : బడిఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని మండల విద్యాధికారి ఐ.శాంతయ్య తెలిపారు. శుక్రవారం బడి బాట కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో గ్రామ సభ నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కసిరెడ్డి అశోక్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

నూతనకల్ : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని హెచ్ఎం మర్రు శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తాళ్లసింగారంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు గ్రామంలో నిర్వహించిన బడిబాటలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ ముశం రేణుక, గుగులోతు సోమాని, వీరమళ్ల సైదులు, వెంకన్న, పన్నాల సైదిరెడ్డి, పాల్గొన్నారు.

నాగారం : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని తహసీల్దార్ హరికిషోర్‌శర్మ, మండల విద్యాధికారి వాసం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఫణిగిరి, ఈటూరు, పసునూర్, నాగారం తదితర గ్రామాల్లో బడిబాట కార్యక్రమంలో భాగంగా తొలిరోజు గ్రామసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కె.మారయ్య, జీహెచ్ఎంలు జ్ఞానేశ్వరచారి, విష్ణుమూర్తి, బుర్హానోద్దీన్, మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ చంద్రబాబు, ఆయా పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


నాగారం : ఫణిగిరిలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, గ్రామస్తులు


తిరుమలగిరిలో బడిబాట ర్యాలీ

తుంగతుర్తి : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ఆ పాఠశాల హెచ్ఎం మేడబోయిన శ్రీనివాస్, చిత్తలూరి వెంకట్రామనరసమ్మ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వెంపటి ఉభయ పాఠశాలల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాలకుర్తి ఎల్లయ్య, మల్లెపాక రవీందర్, గట్టు మాధవి, నిమ్మనబోయిన నవీన, బండారు భవాని, జీడి అనిల్‌కుమార్, మిట్ట గడుపుల విక్రం, మాలోతు కృష్ణ, గుండ్ల ఆంజనేయులు, సుచిత, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


నాగారం : ఈటూరులో మాట్లాడుతున్న ఎంఈఓ


నూతనకల్ : తాళ్లసింగారంలో బడిబాట ర్యాలీ


అర్వపల్లి : కాసర్లపహాడ్ గ్రామసభలో మాట్లాడుతున్న హెచ్ఎం నర్సింహాచారి

ప్రతి శుక్రవారం గ్రీన్ డేగా పాటించాలి

అర్వపల్లి : ప్రతి శుక్రవారం అధికారులు, సిబ్బంది గ్రీన్ డేగా పాటించాలని ఎంపీడీఓ తిరునగరి గోపి కోరారు. శుక్రవారం మండల పరిధిలోని కొమ్మాలలో జరిగిన గ్రీన్ డే కార్యక్రమంలో ఆయన పాల్గొని మొక్కలకు నీళ్లు పోసి సంరక్షణ పనులు చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడారు. వారానికోసారి మొక్కల సంరక్షణ చూడాలని సూచించారు. అలాగే గ్రామంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఆయన వెంట ఫీల్డ్‌అసిస్టెంట్ కుక్కడపు శైలజ, గంగారావు, సిబ్బంది పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలి


పోస్టర్లు ఆవిష్కరిస్తున్న డాక్టర్, సిబ్బంది

అర్వపల్లి : బాల్యవివాహాల నిర్మూలనకు ప్రజలు కృషి చేయాలని మండల వైద్యాధికారి భూక్య నగేష్‌నాయక్ కోరారు. శుక్రవారం అర్వపల్లి పీహెచ్‌సీలో బాల్యవివాహాలు, బాలకార్మిక వ్యవస్థ, అక్రమ దత్తతలపై ముద్రించిన ప్రచార పోస్టర్లను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. బాలకార్మిక వ్యవస్థను రూపుమాపాలన్నారు. చిన్న వయస్సులో వివాహాలు జరిగితే ఎదురయ్యే సమస్యలను ప్రజలకు వివరించాలని సిబ్బందికి సూచించారు. పిల్లల దత్తత చట్టపరంగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ ఎం.బిచ్చునాయక్, సూపర్‌వైజర్ లలిత, సిబ్బంది గౌతమి, వర్షిత, శోభారాణి, దుర్గమ్మ, సైదమ్మ, వీరయ్య, మాధవి, జ్యోతి, నాగరాణి, శకుంతల, ఊర్మిళ, గిరిజ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఆర్ఐకి సన్మానం


మంగయ్యను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

పెన్‌పహాడ్ : మండలంలోని దోసపహాడ్ గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ, పూర్వ విద్యార్థి దొంగరి మంగయ్యను గ్రామ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడారు. పాఠశాల విద్యార్థులకు రక్షిత మంచినీటిని అందించడం కోసం పాఠశాలకు రూ.45వేలు విరాళంగా అందజేయడం అభినందనీయమన్నారు. ఆయన ఇటీవల అమెరికా నుంచి గ్రామానికి వచ్చిన సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎం పిండిగ నరసయ్య, సీనియర్ అసిస్టెంట్ రాధా, ఉపాధ్యాయులు మామిడి వెంకన్న, వై.వెంకన్న, విప్లవకుమార్, ఆర్ఐ రంజిత్‌రెడ్డి, కార్యదర్శి జానీ పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

తుంగతుర్తి : మండలంలోని గిరిజన సంక్షేమ గురుకుల బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ అరుణ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆమె మాట్లాడారు. 2024-25 విద్యా సంవత్సరంలో పదోతరగతి ఉత్తీర్ణులైన బాలికలు ఈ నెల 9న ఉదయం 8:00 నుంచి సాయంత్రం 4:30 వరకు తుంగతుర్తి కళాశాలలో దరఖాస్తులు అందజేయాలని కోరారు.

ఘనంగా ఆరాధన వేడుకలు


చర్చిలో కేక్ కట్ చేస్తున్న సభ్యులు, చిన్నారులు

నాగారం : మండలంలోని ఫణిగిరి సీఎస్ఐ చర్చిలో గుడి పండుగ (ఆరాధన వేడుకలు) శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెవరెండ్ గ్రూప్ చైర్మన్ పురుషోత్తం ఆరాధన వేడుకల్లో పాల్గొని ప్రార్థనలు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి చర్చి 3వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో సంఘం కాపరి జయరాజ్, సోమయ్య, లాజర్, గోరంట్ల సామేల్, మాణిక్యం, అనిల్, జోసెఫ్, భాస్కర్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

యోగా శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

తాళ్లగడ్డ (సూర్యాపేట) : అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఈ నెల 9నుంచి 21వరకు నిర్వహించే ఉచిత యోగా శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణ కేంద్రం యోగా గురువు చాడ పాపిరెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ తరగతులు ప్రతిరోజు ఉదయం 5:30 నుంచి 6:45 వరకు పట్టణంలోని నిర్మల హాస్పిటల్ రోడ్డు కవిసాగర్ హాస్పిటల్ పక్క బజారులో గల సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణ కేంద్రంలో, సాయంత్రం 6నుంచి 7:15గంటల వరకు బ్రాహ్మణ కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివరాలకు 9849804626ను సంప్రదించాలన్నారు.

ఎన్ఎంఎంఎస్‌కు విద్యార్థుల ఎంపిక


ఎంపికైన విద్యార్థులకు మొక్కలు అందజేసి అభినందిస్తున్న హెచ్ఎం, ఉపాధ్యాయులు

సూర్యాపేటటౌన్ : పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నంబర్-2కు చెందిన విద్యార్థులు 2024-25 సంవత్సరానికి ఫిబ్రవరిలో నిర్వహించిన ఎన్ఎంఎంఎస్ (నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్) ప్రతిభా పరీక్ష పోటీల్లో ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులు బొమ్మిడి హర్షిత, బొమ్మిడి మేఘన, చెరుకుపల్లి ఈశ్వర్ గణేష్‌లను హెచ్ఎం మల్లెల ఉదయశ్రీ అభినందించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన కల్పించాలి


తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం ఇస్తున్న సభ్యులు

ఆత్మకూర్ (ఎస్) : మండలంలో బాల్య వివాహాలు చేయకుండా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఎంవీ ఫౌండేషన్, బాలల హక్కుల పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం పోలీస్‌స్టేషన్‌లో, తహసీల్దార్ కార్యాలయాల్లో వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పిల్లలు శారీరకంగా మానసికంగా ఎదగక ముందే తల్లిదండ్రులు వివాహాలు చేస్తూ తమ పిల్లల బంగారు భవిష్యత్‌ను నాశనం చేస్తున్నారని, అలా జరగకుండా అధికారులు వారికి అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో బాలల హక్కుల పరిరక్షణ వేదిక సభ్యులు భిక్షం, శ్రీను, గురవయ్య, శ్రీనివాస్‌రెడ్డి, వత్సవాయి లలిత, నాయిని సైదులు తదితరులు ఉన్నారు.

ఆలయ వార్షికోత్సవం


వార్షికోత్సవంలో పాల్గొన్న భక్తులు

పెన్‌పహాడ్ : మండలంలోని తంగెళ్లగూడెం గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్యదైవం శ్రీకంఠమహేశ్వరసురమాంబ దేవి ఆలయ 3వవార్షికోత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ కులస్తులు మాలలు ధరించి జలబిందెలతో గ్రామంలో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి జలాభిషేకం నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక


అయోధ్యరామయ్యను పార్టీలోకి ఆహ్వానిస్తున్న జిల్లా అధ్యక్షురాలు శ్రీలతరెడ్డి

అర్వపల్లి : మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన రిటైర్డ్ హెచ్ఎం ఉప్పు అయోధ్యరామయ్య శుక్రవారం సూర్యాపేటలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలతరెడ్డి సమక్షంలో ఆ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు కండువా కప్పి ఆమె పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు మీలా కిష్టయ్య, వెంకట్‌రావు, నూకల గురువయ్య, రవి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిగా నరేష్‌నాయుడు

అర్వపల్లి : మండలంలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన నల్లగుంట్ల నరేష్‌నాయుడు బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిగా శుక్రవారం ఎన్నికయ్యారు. కాగా నరేష్‌నాయుడు బీజేవైఎం మండల అధ్యక్షుడిగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా అతడిని పార్టీ నాయకులు అభినందించారు.